కాళింగగూడెం.. అభివృద్ధి ఘనం



నాడు ఎన్నికల్ని బహిష్కరించి సాధించుకున్న వంతెన ఇదే



గ్రామస్తుల చిరకాల కోర్కె.. మంచినీటి చెరువును తవ్వించిన పీవీఎల్ నరసింహరాజు

- కొల్లేరు తీరంలో నాలుగేళ్ల క్రితం ఏర్పడిన కుగ్రామం
- టీడీపీ హయాంలో కానరాని అభివృద్ధి
- అభివృద్ధి కోసం ఎన్నికలను బహిష్కరించిన గ్రామస్తులు
- సర్రాజు, పీవీఎల్ చొరవతో మౌలిక వసతుల ఏర్పాటు



నాడు-నేడులో అభివృద్ధి చేసిన పాఠశాల



నిర్మాణంలో ఉన్న రైతు భరోసా భవనం

ఆకివీడు: కొల్లేరు తీర గ్రామం. కళాకారుల నిలయం. వలస వచ్చిన కాళింగ జాతి ప్రజలు ఏర్పాటు చేసుకున్న కాళింగగూడెం గ్రామం. 2019 వరకూ చినమిల్లిపాడు గ్రామ శివారు ప్రాంతంగా ఉంది. గ్రామం మధ్యగుండా వెళ్లే పాత వయ్యేరు కాలువపై వంతెన నిర్మించాలని గ్రామస్తులు మొరపెట్టుకున్నారు. ప్రత్యేక గ్రామంగా ఏర్పాటు చేయాలని ప్రజలు ఉద్యమించారు. వినతులందజేశారు. అయినప్పటికీ గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు. గ్రామాభివృద్ధిని 25 ఏళ్లగా టీడీపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో రెండు పర్యాయాలు ఎన్నికల్ని బహిష్కరించారు. ఎన్నికల బహిష్కరణ చేసినప్పటికీ కక్షసాధింపుతో అభివృద్ధి జరగలేదు. ఆ తరువాత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డికి పాదయాత్రలో ఇక్కడి ప్రజలు వినతిపత్రం అందజేశారు. 2004 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి పాతపాటి సర్రాజు విజయం సాధించి వెంటనే వంతెన నిర్మాణం పూర్తి చేశారు. గ్రామంలో ప్రధాన రోడ్డు నిర్మించారు. ఆ తరువాత పాలకులు వంతెన అప్రోచ్‌రోడ్డును పదేళ్లగా నిర్మించలేదు. మంచినీటి చెరువు, ఇళ్ల స్థలాల సమస్య దీర్ఘకాలికంగా నిలిచిపోయింది.



నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు



పేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాల ప్రాంగణం

పీవీఎల్ చొరవతో అభివృద్ధి పరుగులు

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదికే నియోజకవర్గ ఇన్‌చార్జి పీవీఎల్ నరసింహరాజు చొరవతో ప్రత్యేక గ్రామంగా ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామంలో అభివృద్ధిని పరుగులు పెట్టించారు. సీసీ రోడ్లు, మంచినీటి చెరువు తవ్వకం పనులు, పైప్‌లైన్ విస్తరణ పనులు జరిగాయి. సచివాలయ పరిధిలో రూ.2.30 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయి. ప్రజలకు సంక్షేమ పథకాల కింద రూ.10.18 కోట్లు జగన్ ప్రభుత్వం అందజేసింది. గ్రామంలో మంచినీటి చెరువు తవ్వకం పనులు పూర్తి చేశారు. పేదల ఇళ్ల స్థల సమస్య కోర్టులో ఉండటంతో పెండింగ్‌లో పడింది. వంతెనకు అప్రోచ్ రోడ్డు నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేశారు. గ్రామంలో జలజీవన్ మిషన్ నిధులతో పైప్‌లైన్ విస్తరణ పనులు జరిగాయి. గ్రామంలో ఏడు వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణం జరిగింది. నాడు-నేడులో ప్రాథమిక పాఠశాలను అభివృద్ధి చేశారు. 8వ తరగతి వరకూ పాఠశాలను పొడిగించి, అదనపు తరగతి గదుల భవనం, రైతు భరోసా భవనం నిర్మాణ దశలో ఉన్నాయి. ఆకివీడు నుంచి కాళింగగూడెం వరకూ తారు రోడ్డు నిర్మాణం జరిగింది.

“ అభివృద్ధి బాగా జరిగింది



కొల్లేరు తీరంలోని కాళింగగూడెం 2000 సంవత్సరానికి పూర్వం కొల్లేరు ముంపునకు గురయ్యేది. ప్రజలు నడవడానికి కూడా వీలుండేది కాదు. పడవలపై ప్రయాణించేవాళ్లం. బురదరోడ్లు, మట్టిరోడ్లపై నడిచి పొలం పనులకు వెళ్లేవాళ్లం. ఇప్పుడు ఆ పరిస్థితిలేదు. గ్రామంలో మౌలిక సదుపాయాలు నిండుగా ఉన్నాయి.

– చింతాడ నాగేశ్వరరావు, కాళింగ గూడెం

గ్రామం విడిదీసిన తరువాతే..



ప్రత్యేక గ్రామంగా ఏర్పడిన తరువాతే అభివృద్ధి జరుగుతుందని గత కొన్నేళ్లుగా పోరాడాము. చివరకు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో నియోజకవర్గ ఇన్‌చార్జి పీవీఎల్ నరసింహరాజు ప్రత్యేక గ్రామంగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేశారు. గ్రామంలో సీసీ రోడ్లు, విద్యార్థులకు పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించారు. – టేకు రత్తయ్య, కాళింగగూడెం

పీవీఎల్ సహకారంతో..



ప్రత్యేక గ్రామంగా కాళింగగూడెం ఏర్పడిన తరువాత గ్రామ ప్రజలు సంతోషంగా ఉన్నారు. సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వంలో గ్రామంలో 7 సీసీ రోడ్లు నిర్మించాం. జలజీవన్ మిషన్ నిధులతో పైప్‌లైన్ నిర్మించాం. పాఠశాలల విలీనంలో ఇక్కడి పాఠశాలను సమీప గ్రామంలోకి వెళ్లనివ్వకుండా గ్రామంలోనే ఉంచి 8వ తరగతి వరకూ పెంచి, అదనపు తరగతి గదుల నిర్మాణానికి పీవీఎల్ సహకరించారు. గ్రామంలో మౌలిక వసతులు కల్పించాం.

– గురువెల్లి అన్నపూర్ణ, సర్పంచ్, కాళింగగూడెం

కళాకారులెక్కువే

కాళింగగూడెం గ్రామంలో కళాకారులు ఎక్కువగానే ఉన్నారు. టీవీ, సినీ నటుడు గెటప్ శ్రీను ఈ గ్రామానికి చెందినవారే. గ్రామంలో పలువురు కళాకారులు వివిధ ప్రాంతాల్లో పౌరాణిక నాటకాలు వేస్తూ తమ నటనాప్రతిభను చాటుకుంటున్నారు. గ్రామ మాజీ సర్పంచ్ గురువెల్లి రఘుప్రసాద్ పలు టీవీ సీరియల్‌లో నటించారు. గ్రామంలో గాన కళాకారులు కూడా ఉన్నారు.

క్లుప్తంగా

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం



రాయలంలో ప్రజలకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

భీమవరం అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తిరుమాని ఏడుకొండలు, పార్టీ సీనియర్ నాయకుడు గ్రంధి బాలాజీ అన్నారు. భీమవరం మండలంలోని రాయలం గ్రామంలో ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరిగి గత 58 నెలల్లో సీఎం జగన్ పాలనలో జరిగిన అభివృద్ధి గురించి వివరిస్తూ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌ను, నరసాపురం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ విజయం చేకూర్చాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు తిరుమాని ఏడుకొండలు, సీనియర్ నాయకులు గ్రంధి బాలాజీ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉభయ గోదావరి జిల్లాల సేవాదళ్ కన్వీనర్ చినిమిల్లి వెంకట్రాయుడు, నాగన్న, శ్రీను, తాతాజీ, అడబాల అర్జునరావు, కండిబోయిన గిరిధర్, వాసు, చెల్లబోయిన సత్యనారాయణ, కోట వెంకటరాజు, బుద్ధరాజు శేఖర్ రాజు, సానబోయిన సత్యనారాయణ, కేతా సాయి, చినిమిల్లి బాబి, చాబత్తుల ఎలీషా రాజు, మోకా ఏడుకొండలు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీరామనవమి ఉత్సవాలు



వెలంపేటలో కోదండ రామాలయం వద్ద ఆకట్టుకుంటున్న విద్యుత్ కాంతులు

ఆకివీడు: మండలంలో శ్రీరామనవమి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. స్థానిక వెలంపేటలోని రామాలయం వద్ద నిత్యం విశేష పూజలు నిర్వహిస్తున్నారు. దీనికితోడు ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలంకరణ విశేషంగా ఆకట్టుకుటోంది. కూరగాయల మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపం వద్ద, మాదివాడ, చెరుకుమిల్లిలోని రామాలయంల వద్ద రాములోరికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు.

వైఎస్సార్ సీపీ నేతకు పరామర్శ



మస్తాన్ వలీని పరామర్శిస్తున్న పీవీఎల్ సోదరుడు గోపాలకృష్ణంరాజు

ఆకివీడు: రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఏఎంసీ మాజీ చైర్మన్ ఎండీ.మస్తాన్‌వలీని ఆదివారం వైఎస్సార్ సీపీ ఉండి ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు సోదరుడు పెన్మెత్స గోపాలకృష్ణంరాజు పరామర్శించారు. మస్తాన్ వలీ త్వరగా కోరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, కౌన్సిలర్ నిమ్మల నాగు, ఎండీ.ఆలీ, షరీఫ్, ఫయాజ్, ఎస్కే.ఆరీఫ్ తదితరులు ఉన్నారు.

అన్నసమారాధన

భీమవరం అర్బన్: మండలంలోని గొల్లవానితిప్ప గ్రామంలో కోదండ రామాలయంలో శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా అన్నసమారాధన నిర్వహించారు. ఆలయ అర్చకులు సాయినాథ ఆచార్యులు స్వామివార్లకు పంచామృత అభిషేకాలు, సహస్రనామార్చనలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు. 4 వేల మంది స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

దొంగపిండిలో...

దొంగపిండిలో కోదండరామాలయంలో అఖండ అన్నసమారాధన నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

భర్తపై భార్య ఫిర్యాదు

భీమవరం: తన భర్త మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురిచేస్తున్నాడంటూ ఓ వివాహిత చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు భీమవరం టు టౌన్ హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్ చెప్పారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. వాడపల్లికి చెందిన ఎస్ శేషవేణికి విజయవాడకు చెందిన విజయ పార్థసారథికి కొన్నేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరు కొంత కాలంగా భీమవరం పట్టణంలోని చక్కా వారి వీధిలో నివాసముంటున్నారు. అయితే విజయ పార్థసారథి ఇటీవల తనను మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నట్లు శేషవేణి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

మంచి చేసేవారికే ప్రభువు చల్లని దీవెనలు

నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల



ప్రార్థనలు చేస్తున్న ఉమాబాల, జాన్సన్

ఉండి: రాజకీయాల్లో నీతి, నిజాయితీలు గతితప్పుతున్న సమయంలో విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచి, తనను నమ్ముకున్న రాష్ట్ర ప్రజలకు అండగా నిలిచిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆ ప్రభువు చల్లగా దీవిస్తాడని వైఎస్సార్ సీపీ నర్సాపురం ఎంపీ అభ్యర్థి ఉమాబాల అన్నారు. పార్టీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మేడిద జాన్సన్ ఆధ్వర్యంలో ఆదివారం చెరుకువాడ సీబీసీఎన్‌సీ చర్చ్‌లో పాస్టర్ ఎస్ జార్జ్‌ముల్లర్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఉమాబాల మాట్లాడారు. రాజకీయాలంటే చాలా ఖరీదైపోయిన సమయంలో సాధారణ మహిళనైన నన్ను పిలిచి ప్రతిష్టాత్మక నర్సాపురం ఎంపీ టిక్కెట్టు ఇచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. వందలు, వేలాది కోట్లు ఉంటేనే నర్సాపురం ఎంపీ టిక్కెట్టు దక్కుతుందని, కానీ ఓ సాధారణ మహిళనైన తనకు ఎంపీగా పోటీచేసే అవకాశం కల్పించిన వైఎస్ జగన్‌కు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. నావల్ల మీకు మంచి జరిగితేనే ఓటు వేయండి అని అడిగే దమ్మున్న నాయకుడు వైఎస్ జగన్ అని, ప్రజలకు మంచి చేసిన ఆయనకు అందరూ అండగా నిలబడాలని కోరారు. క్రిష్టియన్ మైనార్టీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్ మాట్లాడుతూ నీచ రాజకీయాలను రాష్ట్రం నుంచి తరిమేయాలంటే ప్రజలంతా నీతి, న్యాయాలను అనుసరించే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలకు మరోసారి పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి బందెల ప్రమీల, తాడేపల్లి రాజు, పార్టీ మహిళా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మరోసారి వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే రావాలి



స్థానిక 19 వార్డులోని ముస్లిం వీధిలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



స్థానిక తీగలదొడ్డి ప్రాంతంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి

ఆకివీడు: ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పాలన సాగించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి పిలుపునిచ్చారు. స్థానిక తీగలదొడ్డి, శ్రీనగర్ కాలనీ, 19వ వారుల్డో ఆదివారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హైమావతి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరగాలన్నా మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే రావాలన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ ఎండీ.మస్తాన్ వలీ మాట్లాడుతూ ప్రతి గడపకూ సంక్షేమ పథకాలను అందజేసిన సీఎం వైఎస్ జగన్‌కు అందరూ అండగా నిలబడాలని కోరారు. చంద్రబాబు ప్రభుత్వంలో పడిన అవస్థల్ని గుర్తుకు చేసుకోవాలన్నారు. 19వ వార్డు కౌన్సిలర్ నిమ్మల నాగు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ దొడ్డి జగదీష్, జేసీఎస్ పట్టణ కన్వీనర్ శిరపు శ్రీనివాస్, పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు ఎస్కే.ఆరీఫ్, ఎండీ.ఆలీ, ఫయాజ్, జావీద్, జబీన్, దుర్గాభవానీ, ఊడిగ శ్రీనివాస్, రాజీనామాలు చేసిన పలువురు వలంటీర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో కొనసాగుతున్న చేరికలు

వీరవాసరం: గ్రామాల్లోని ప్రజలంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైపే చూస్తున్నారని భీమవరం ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తెలిపారు. కొణితివాడ గ్రామానికి చెందిన సుమారు 40 మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం వైఎస్సార్ సీపీలో చేరారు. వైఎస్సార్ సీపీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తూ ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్క ఇంటిలోనూ ప్రభుత్వ అందజేసిన సంక్షేమ పథకాలు లబ్ధి చేకూర్చడంతో ఆ కుటుంబాలన్నీ ఆనందంతో కలకలాడుతున్నాయన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి, సంక్షేమం పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయన్నారు. గ్రామాల్లో జరుగుతున్న పురోభివృద్ధిని చూసి పెద్ద ఎత్తున ఇతర పార్టీల నుంచి వైఎస్సార్ సీపీలో చేరుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పార్లమెంట్ అభ్యర్థి గూడూరి ఉమా బాల, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, గ్రంధి సాగర్, గొలగాని సత్యనారాయణ, జేసి ఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్, మండల కన్వీనర్ కడలి ధర్మారావు, నాగరాజు వెంకట శ్రీనివాసరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



వైఎస్సార్ సీపీలో చేరుతున్న వారిని ఆహ్వానిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



శ్రీనివాసరావును పార్టీలోకి ఆహ్వానిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

అభివృద్ధే మన నినాదం..

భీమవరం: అభివృద్ధే మన నినాదమని ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. జనసేన పార్టీకి చెందిన రాయవరపు శ్రీనివాసరావు (ఆర్ఎస్ఆర్) తిరిగి తన సొంత గూటికి చేరారు. ఆదివారం సాయంత్రం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సమక్షంలో ఆయన వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా అభివృద్ధికి, సంక్షేమానికి మద్దతుగా నిలవాలని కోరారు.

జనసేనలో గ్రూపు విభేదాలు

జనసేన పార్టీలో గ్రూపు విభేదాలు ఎక్కువైపోయాయని, ప్రజలకు మేలు చేసే విధానం వారి వద్దలేదని, అందుకే తిరిగి తన సొంత గూటికి వచ్చానని రాయవరపు శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో కామన నాగేశ్వరరావు, ఏఎస్ రాజు, పిప్పళ్ళ నాని, మోటుపల్లి గంగాధర్‌రావు, కైలా పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

భారీ అన్నసమారాధన

భీమవరం (ప్రకాశంచౌక్): పట్టణంలో శివరావుపేట (రాజులపేట)లో సీతారామ చంద్ర స్వామి 27వ వార్షిక కల్యాణ మహోత్సవంలో భాగంగా అన్న సమారాధన నిర్వహించారు. ముందుగా కొప్పెళ్ళ ఆనంద జగపతి రాజు, తేజస్వీ దంపతులచే ఆలయ అర్చకులు స్వామివారికి పూజలు నిర్వహించారు. మహా నివేదన అనంతరం అన్న సమారాధన నిర్వహించారు. వేలాది మంది భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. గత 26 ఏళ్లుగా ఈ దేవాలయంలో స్వామివారి వేడుకలను నిర్వహిస్తున్నామని, ముగింపు రోజున వేలాది మంది భక్తులకు అన్న సమారాధన నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో కొప్పెళ్ళ కృష్ణంరాజు, కంతేటీ వెంకటరాజు, ఉద్దరాజు శ్రీనివాసరాజు, ముదునూరి సత్యనారాయణరాజు, బుద్ధరాజు రంగరాజు, యర్రం ఉదయిని రామకృష్ణ, శివరామరాజు, వేగేశ్న రామరాజు, కే సుబ్బరామకష్ణ రాజు, కే సూర్యకుమారి, కే శ్యామల రాణి, ఐశ్వర్య, పి పార్వతి, లక్ష్మి పాల్గొన్నారు.

జగనన్న మళ్లీ సీఎం కావడం ఖాయం

- ముఖ్యమంత్రి జగన్ మాటిచ్చారంటే.. నెరవేరుస్తారంతే..
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



మండల నాయకులతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

వీరవాసరం: ఐదేళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలే, ప్రస్తుత ఎన్నికల్లో మరోసారి గెలిపిస్తాయని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వీరవాసరం తులసి కల్యాణ మండపంలో ఆదివారం మండల స్థాయి పార్టీ శ్రేణులు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు అన్నింటిని కూడా ఈ 58 నెలల కాలంలో 99 శాతంకు పైగా అమలు చేశారని అన్నారు. అంతేకాకుండా ఎన్నికల్లో ఇవ్వని హామీలను కూడా ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అమలు చేశారని అన్నారు. ఈ నేపథ్యంలో పార్టీ శ్రేణులు ప్రజల్లోకి వెళ్లి ఓటు అడిగితే వారు ఖచ్చితంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని మరోసారి అధికారంలోకి తీసుకురావడానికి రెండు బటన్లు నొక్కడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన వెల్లడించారు. 2014లో చంద్రబాబు 600కు పైగానే హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేశారు. కాబట్టే తెలుగుదేశం పార్టీకి 2019లో రాష్ట్ర ప్రజలు 23 సీట్లతో తగిన బుద్ధి చెప్పారని అన్నారు. కానీ మన ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి మాత్రం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన నేపథ్యంలో రాష్ట్రంలో 175 సీట్లకు గాను 175 సీట్లను గెలుచుకుంటామని ఇందులో ఎటువంటి సందేహం లేదని అన్నారు. ప్రతి కుటుంబానికి జరిగిన లబ్ధిని పార్టీ శ్రేణులు వివరించాలని అన్నారు. చంద్రబాబు మరోసారి అధికారంలోకి రావడానికి, ప్రజలను మోసం చేయడానికి అనేక పార్టీలతో కలిసి ప్రజల్లోకి వచ్చారని, ఆ కూటమి ఇస్తున్న హామీలను ప్రజలు నమ్మవద్దని వారిని చైతన్యం చేయాల్సిందిగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాట ఇస్తే నెరవేరుస్తారంతే అనే విషయాన్ని ప్రజలు గుర్తించారని అన్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాల, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్, మండల వ్యవసాయ సలహా మండల చైర్మన్ గొలగాని సత్యనారాయణ, మండల పార్టీ కన్వీనర్ కడలి ధర్మారావు, కామన నాగేశ్వరరావు, గ్రంధి సాగర్, పోలిశెట్టి సత్యనారాయణ, నేతల జ్ఞాన సుందర్రాజు, గూడూరి ఓంకార్, గెడ్డం భాస్కర రావు, చవ్వాకుల సత్యనారాయణ, నాగరాజు శ్రీనివాసరాజు, చికిలే మంగతాయారు, గెడ్డం భారతి, పాలా లక్ష్మీ కుమారి, చిలకపాటి సునీత, వీరవల్లి శ్రీనివాస్, బొల్లంపల్లి శ్రీనివాస చౌదరి, బోగిరెడ్డి శ్రీను తదితర నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.